

## స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏజెన్సీలో గిరిజనులకే కేటాయించాలి

- గిరిజన సేవా సంఘం ప్రచార కార్యదర్శి ఆర్.భరత్

వివరాలు 02లో..

www.netifocusnews.com

# నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

తెలంగాణ జిల్లాలు

బుధవారం 27, ఆగస్టు 2025 పేజీలు: 04

# పరుగు పందెంలో గెలుపొందిన నల్లమల వాసి

## ఏకధాటిగా 42 కిలోమీటర్లు పరుగెత్తిన హెడ్ కానిస్టేబుల్




### వండర్ అంటూ సత్యనారాయణను అభినందించిన సీపీ తఫ్సీర్ ఇక్బాల్

ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి, (నేటి పోకస్ న్యూస్/చారకొండ వెంకటేష్)-ఆగస్టు 26:

భాగ్యనగరంలో నిర్వహించిన ఫుల్ మారతన్ పరుగు పందెంలో మెరిసిన నల్లమల్ల వాసి ఏకతాటిగా 42 కి.మీ. పరుగు పందెంలో గెలుపొందడం పట్ల ఐజిపి తన్వీర్ ఇక్బాల్, హెడ్ కానిస్టేబుల్ వి.సత్యనారాయణ అభినందించారు. నాగర్‌కర్నూల్ జిల్లా నల్లమల ప్రాంతం పదర మండలం వంకేశ్వరం గ్రామానికి చెందిన వి. సత్యనారాయణ రన్నింగ్ పోటీలో తన ప్రతిభను చాటారు. నాగర్ కర్నూల్ జిల్లాకు చెందిన హెడ్ కానిస్టేబుల్ సత్యనారాయణ 43786 విధి నిర్వహణలో ఒకపక్క సేవలంది స్తూనే, శారీరక వ్యాయామం ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ పలువురికి ఆదర్శంగా నిలుస్తూన్నారు. ఇటీవల జరిగిన ఫుల్ మిగతా 2లో..






## రైతులకు ఎరువుల కొరత రానివ్వొద్దు

- జిల్లా అధికారులు ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేయాలి
- రైతులకు సకాలంలో అందేలా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి
- ఉమ్మడి జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం
- హాజరైన మంత్రి జూపల్లి, ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్



వివరాలు 02లో..

## మట్టి విగ్రహాలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

- ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పంపిణీ

2లో















# మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

**పాలకుర్తి, (ఫోకస్ న్యూస్ ప్రతినిధి /ఓరుగంటి సైదులు)-ఆగస్టు 26:**

మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ మట్టి వినాయ కులను ప్రజలకు పంపిణీ చేసిన శాసన సభ్యురాలు యశ స్వినిరెడ్డి. మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి. పిల్లల్లో చిన్నప్పటి నుంచే పర్యావరణ హితమైన ఆచారాలను అలవాటు చేయాలని తల్లిదండ్రులకు సూచించారు. మట్టి వినాయకుల వినియో గం ద్వారా భక్తి భావనతో పాటు భూమాతకు మేలు జరుగుతుందని పేర్కొన్నారు. గణేశ్ నవరాత్రుల సందర్భంగా ప్లాస్టర్ ఆఫ్ పారిస్ పిఓపి విగ్రహాల వలన పర్యావరణానికి కలిగే నష్టం గురించి అవగాహన కల్పిస్తూ, మట్టి వినాయకులను వినియోగించ డం ద్వారానే పర్యావరణం కాపాడబడుతుందని అన్నారు. రసాయనాలు లేని మట్టి విగ్రహాలు నీటిలో కలిసిపోయేలా ఉండటమే కాకుండా, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన ప్రకృతి వాతావరణం అందించడానికి ఇది మంచి సంప్రదాయం అవుతుందని తెలిపారు.

## పరుగు పందెంలో గెలుపొందిన

# నల్లమల్ల వాసి

(మొదటిపేజీ తరువాయి..)

మారతన్ పరుగు పందెంలో 42 కి. మీ ఏకతాటిగా పరిగెత్తి మొదటి స్థానాన్ని దక్కించుకోవడం జరిగింది. ఇదివరకే నాలుగవసారి తన ప్రతిభను కనపరచడం హర్షించదగ్గ విషయమని ఐజిపి తన్వీర్ ఇక్బాల్ ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ విధంగా తన పరుగు పందెంలో నిత్యం తన స్థానాన్ని పరిచయం చేసుకోవడం వలన పోలీసు విభాగంకు పేరు ప్రతిష్టలు పెంచుతూ పోలీసులకు, సిబ్బందికి ఆదర్శంగా నిలుస్తున్నాడని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవడం ప్రస్తుత సమాజంలో అందరికీ అవసరమని, ప్రోటీన్స్ లేని ఆహారం తీసుకుంటున్న సందర్భంలో అనేక వ్యాధులు ప్రబలుతాయని వ్యాయామం ద్వారా వాటన్నిటికీ స్వస్తి పలుకోచ్చన్నారు. సత్యనారాయణ ప్రతిభను తెలుసుకున్న మండల ప్రజలు, గ్రామస్తులు, స్నేహితులు, క్రీడాకారులు, విద్యాభిమానులు, పలువురు మేధావులు అభినందిస్తూన్నారు. వి. సత్యనారాయణ క్రీడారంగంలో ఎంతోమందికి ఆదర్శవంతంగా నిలుస్తూన్నాడని ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు.




## స్థానిక సంస్థల ఎన్నికల్లో

# ఏజెన్సీలో గిరిజనులకే కేటాయించాలి

- గిరిజన సేవా సంఘం ప్రచార కార్యదర్శి ఆర్.భరత్

**ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి, (నేటి పోకస్ న్యూస్/చారకొండ వెంకటేష్)-ఆగస్టు 26:**

తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ఏజెన్సీ ప్రాంతంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్, జడ్పిటిసి, ఎంపీపీ, ఎంపీటీసీ, స్థానాలను ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనులకే ప్రాముఖ్యత కల్పిస్తూ రిజర్వేషన్ కేటాయించాలని గిరిజన సేవా సంఘం అచ్చంపేట తాలూకా ప్రచార కార్యదర్శి ఆర్. భరత్ ఒక ప్రకటన ద్వారా ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా మంగళవారం ప్రచార కార్యదర్శి భరత్ మాట్లాడుతూ.... గతంలో మాదిరిగానే జీవో నెంబర్ 03 అమలు చేస్తూ ఏజెన్సీ ప్రాంతంలో ఉన్నటువంటి క్రింది స్థాయి నుంచి ఉన్నత స్థాయి ప్రభుత్వ ఉద్యోగాలను ఏజెన్సీ ప్రాంతంలో ఉన్నటువంటి గిరిజనులకే కేటాయించాలని కోరారు. స్థానిక సంస్థ ఎన్నికల్లో ఏజెన్సీ ప్రాంతాల్లో స్థానిక గిరిజనులకే రిజర్వేషన్ కల్పిస్తే గిరిజనులు కూడా రాజకీయంగా ఎదుగుదల ఔతారన్నారు. అదేవిధంగా అన్ని విధాలుగా వెనుకబడిన గిరిజనులు రాజకీయ అనుభవం కలుగుతుందన్నారు. ప్రతి తండాల్లో, చెంచు గుడాలలో ఉన్నటువంటి గ్రామపంచాయతీలకు ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధికి ప్రభుత్వం తోడ్పాటు కావాలని ఈ సందర్భంగా కోరారు.



## రైతులకు ఎరువుల

# కొరత రానివ్వొద్దు

**ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి, (నేటి ఫోకస్ న్యూస్/చారగొండ వెంకటేష్)-ఆగస్టు 26:**

ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ఉన్నత అధికారులతో మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యేలు, కలెక్టర్ సమక్షంలో యూరియా పై సుదీర్ఘంగా సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. మంగళవారం మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ.... ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో రైతులకు ఎరువుల కొరత రాకుండా చూసుకోవలసిన బాధ్యత జిల్లా ఉన్నతాధికారులపై ఉందన్నారు. రైతుల ఎరువుల విషయం లో సంబంధిత జిల్లా అధికారులు మానిటరింగ్ చేస్తూ ఎప్పటికప్పుడు యూరియా నిలువలను గుర్తించి రైతులకు సకాలంలో అందే విధంగా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఎరువులు సరఫరాను మండల స్థాయి వరకు వేగవంతం చేస్తుందన్నారు. యూరియా దుకాణాలలో నిలువచేసి ఎక్కడైనా పక్కదారి పట్టకుండా చూసుకోవాల్సిన బాధ్యత ఎంతైనా ఉందన్నారు. సకాలంలో రైతులకు యూరియా కొరత లేకుండా అధికారులు పకడ్బందీ చర్యలు చేపట్టాలని మంత్రి అధికారాలకు సూచించారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలకు యూనియన్ తక్కువగా సరఫరా చేస్తుందన్నారు. తక్షణమే తెలంగాణ రాష్ట్రానికి కావాల్సిన యూరిన్ సరఫరా చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని మంత్రి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు, జిల్లా ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# గణేష్ మండపాల దగ్గర విద్యుత్ ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి

**-మండప నిర్వాహకులు, ప్రైవేట్ ఎలక్ట్రీషన్లకు ప్రత్యేక సూచనలు చేసిన ఎస్పీ రావుల గిరిధర్**



**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**
వనపర్తి జిల్లాలో ఏర్పాటు చేసే గణేష్ మండపాల దగ్గర విద్యుత్ ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మండపాల నిర్వహకులు, ప్రైవేట్ ఎలక్ట్రిషన్లకు జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ సూచించారు. మండపాలను విద్యుత్ లైన్ల కింద లేదా విద్యుత్తు లైన్లకు, ట్రాన్స్ఫార్మర్లకు దగ్గరగా ఏర్పాటు చేయరాదని చెప్పారు. మండపాలలో ఎర్త్ లీకేజ్ సర్క్యూట్ బ్రేకర్ మరియు అవసరమైన ఎంసిబి లు ఏర్పాటు చేయాలని కోరారు. మండపాల వైరింగ్ ను లైసెన్స్ పొందిన ఎలక్ట్రిషన్ ద్వారానే చేయించాలని, వైరింగ్ లో ఎక్కడ జాయింట్ లేకుండా చూసుకోవాలని సూచించారు. కనెక్ట్ అయిన లోడుకు సరిపోయే రేటెడ్ కేబుల్ వైర్లు, సరైన ఇన్సులేషన్ తో ఉపయోగించాలని సర్వీస్ కేబుల్స్ హుకింగ్ చేయరాదన్నారు. విద్యుత్ వైర్లు ఇనుప పైపులకు తగలకుండా చూడాలని అవసరమైతే తగిన ఇన్సులేషన్ పెట్టాలన్నారు. వైర్లు నేల మీద వేయకుండా తప్పనిసరి వేయాల్సివస్తే తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సరైన ఎర్తింగ్ తో త్రీ పిన్ ప్లగ్ ఉపయోగించాలని తెలిపారు. మండపాల నిర్మాణంలో ఇనుప పైపులు వాడితే వాటిని ఇన్సులేషన్ పదార్థంతో కవర్ చేయాలని సర్వీస్ వైరు పోలుకు ఫిక్స్ చేసిన తర్వాత సంబంధిత లైన్మెన్ లేదా జూనియర్ లైన్మెన్ అనుమతి లేకుండా మార్పులు చేయరాదని చెప్పారు. ఇన్వర్టర్ లేదా జనరేటర్ వాడికి రిటర్న్ కరెంటు రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.



## ఘనంగా మునిసిపల్ కమిషనర్ జన్మదిన వేడుకలు

**-శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ నేత గంధం పరంజ్యోతి.**

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**
వనపర్తి మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు పుట్టినరోజు సందర్భంగా బిఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి గంధం పరంజ్యోతి ఆయనకు శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం మున్సిపల్ ఛాంబర్ లో ఆయనను ప్రత్యేకంగా కలిసి కేకు తినిపించారు. పట్టణంలోని 33 వార్డులలో ఉన్న సమస్యలను పరిష్కరిస్తూ అందరి మన్ననలు పొందుతున్నాడని ఆయన హర్షం వ్యక్తం చేశారు.

## ఘనంగా మదర్ తెరిసా జయంతి వేడుకలు

**- ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ..**

**ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) చారకొండ వెంకటేష్ ఆగస్టు 26:**
అచ్చంపేట తాలూకా ఫోటో గ్రఫీ యూనియన్ ఆధ్వర్యంలో మదర్ తెరిసా జయంతి వేడుకలను ఘనంగా జరుపుకోవడం జరిగింది. మంగళవారం అచ్చంపేట తాలూకా ఫోటో యూనియన్ అసోసియేషన్ అధ్యక్షుడు తాటికొండ గిరి ఆధ్వర్యంలో కుర్రోగులకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. పట్టణంలోని ప్రభుత్వ దావఖాన, బస్టాండు పరిసర ప్రాంతాలలో ఉన్న వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గిరి మాట్లాడుతూ.... మదర్ తెరిసా పేద ప్రజలకు ఎంతో బాసటగా నిలుస్తూ, రోగులను స్వయంగా దగ్గరుండి న్యాయం చేసిన ఆ తల్లి జ్ఞాపకాలను నెమరేసుకున్నారు. ఎంతోమందిని హక్కును చేర్చుకొని సేవా కార్యక్రమంలో ముందుకు వెళ్లిన మదర్ తెరిసాను జయంతి వేడుకల సందర్భంగా స్మరించుకున్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయాలి

**-బిజెపి జిల్లా అధ్యక్షులు నారాయణ**



**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**
కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని బిజెపి జిల్లా అధ్యక్షులు నారాయణ అన్నారు. బిజెపి రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు మంగళవారం వనపర్తి జిల్లా కేంద్రంలో పట్టణ అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం వివిధ సమస్యలపై ఆర్డిఓ సుబ్రహ్మణ్యం కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ రోడ్ల విస్తరణలో ఆస్తులు కోల్పోయిన బడుగు బలహీన వర్గాల పేదలకు ప్రభుత్వ సహాయం అందజేసి డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వాలని లేదంటే ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ఎన్నికల మేనిఫెస్టో ప్రకారం వృద్ధాప్య పెన్షన్లు 4000, దివ్యాంగుల పింఛన్ 6000, భర్తలను కోల్పోయిన వితంతువులకు ఏ షరతు లేకుండా పింఛన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. యూత్ డిక్లరేషన్ ప్రకారం నిరుద్యోగ భృతి 4016 వెంటనే చెల్లించాలని పట్టణంలో తాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీ ల అమలు ప్రారంభించకుంటే రాబోయే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మునిసిపాలిటీలో ఒక్క వార్డు కూడా గెలవదని చెప్పారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయ్యగారి ప్రభాకర్ రెడ్డి, ఓబీసీ మోర్చా మాజీ రాష్ట్ర అధికార ప్రతి నిధి శ్రీశైలం, నాయకులు వెంకటేశ్వర రెడ్డి సీతారాములు సుమిత్ర మా విష్ణువర్ధన్ రెడ్డి పెద్దిరాజు శ్రీనివాస్ గౌడ్ వారణాసి కల్పనా బాబురావు మురారి నాయక్ కాటమోని కృష్ణ గౌడ్ సరోజ బండారు కుమారస్వామి ఆగు పోగు కుమార్ గజరాజుల తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.

## నల్లచెరువు కట్టపై భారీ వాహనాలకు తావు లేదు

**-అభివృద్ధిని అడ్డుకోవడం బిఆర్ఎస్ నాయకులకు తగదు**

**-మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బి. కృష్ణ**



**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**
నల్లచెరువు కట్ట (మినీ ట్యాంక్ బండ్)పై భారీ వాహనాల రాకపోకలకు తావు లేదని మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బి. కృష్ణ అన్నారు. మినీ ట్యాంక్ బండ్ కు ఇరువైపులా ఆర్చి నిర్మాణం కోసం ఇటీవల ఎమ్మెల్యే మేఘారెడ్డి భూమి పూజ చేస్తే అభివృద్ధిని అడ్డుకునే ప్రయత్నంలో భాగంగా బిఆర్ఎస్ నాయకులు ప్రజావాణిలో ఫిర్యాదు చేయడం సరికాదన్నారు. మినీ ట్యాంక్ బండ్ పై ఇప్పటికే చాలామంది ఉదయం సాయంత్రం వేళ వాకింగ్ చేస్తున్నారని, సీనియర్ సిటిజన్స్ ఆహ్లాదకరమైన వాతావరణాన్ని ఆస్వాదిస్తూ తమ వృద్ధాప్యాన్ని మరచిపోతున్నారని గుర్తు చేశారు. వృద్ధులకు వారికి అనుకూలమైన కుర్చీలు ఏర్పాటు చేయడం జరిగిందని, పిల్లలు ఆడుకునేందుకు ఆట వస్తువులు ఉన్నాయని పిల్లలు, వృద్ధులు, వాకర్స్ ను దృష్టిలో ఉంచుకొని భారీ వాహనాలకు అనుమతి లేకుండా ఆర్చ్ నిర్మిస్తుంటే బిఆర్ఎస్ నాయకులు అనాలోచిత ఆలోచనలతో ఫిర్యాదులు చేయడం మానుకోవాలని హితవు పలికారు. కార్యక్రమంలో బి. పరశురాం పాల్గొన్నారు.



# ప్రజలకు అన్ని సౌకర్యాలు సమకూర్చాలి

**పెద్దవంగర ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు ఆగస్టు 26**
మండలంలోని అన్ని గ్రామాల్లో నెలకొన్న ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు చింత సృజన్ కుమార్, రంగు రాములు గౌడ్ అన్నారు. బీజేపీ మండల అధ్యక్షుడు కట్టోజు భాస్కరా చారి ఆధ్వర్యంలో ప్రజలకు అన్ని సౌకర్యాలు సమకూర్చాలి అని కోరుతూ, ర్యాలీ నిర్వహించి, తహశీల్దార్ వీరగంటి మహేందర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మండలంలోని అన్ని గ్రామాల్లో మురికి కాలువల నిర్మాణాలు చేపట్టాలన్నారు. మండల కేంద్రాల్లో బస్ షెల్టర్, పబ్లిక్ టాయిలెట్లు నిర్మించాలన్నారు. అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇండ్లను వెంటనే పంపిణీ చేయాలన్నారు. కరెంట్, తాగునీటి, సీసీ రోడ్లు వేయించాలని, ప్రజా రవాణా వ్యవస్థను మరింత పటిష్టం చేయాలని కోరారు. రైతులకు అవసరమైన యూరియా సరఫరా చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కొడకండ్ల మండల అధ్యక్షుడు ఉపేందర్, మండల ప్రధాన కార్యదర్శి కొయ్యడి ముఖేష్ గౌడ్, నాయకులు తలారి సోమన్న, జాటోత్ శంకర్, జాటోత్ వెంకన్న, బాలు, కిరణ్, గణేష్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు వేలిముద్రలు వేయకుండా చదువు నేర్చుకుని చైతన్యవంతులుగా కావాలి

**ఎంఈవో శ్రీనివాస్, ఏపీఎం ఎండీ మహామూద్ పాషా**

**పెద్దవంగర ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు ఆగస్టు 26**



మంగళవారం మండలాన్ని ప్రజలు వేలిముద్రలు వేయకుండా చదువు నేర్చుకుని చైతన్యవంతులుగా చేయడానికి కృషి చేద్దామని మండల విద్యాశాఖాధికారి బుధారపు శ్రీనివాస్, ఏటీఎం ఎండీ మహమూద్ పాషా పిలుపునిచ్చారు. స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో నవ భారత్ సాక్షరతా ఉల్లాస్ కార్యక్రమంపై మంగళవారం అవగాహన కల్పించారు. ఉల్లాస్ పై వీవోఏ లకు ఒకరోజు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మండలాన్ని సంపూర్ణ అక్షరాస్యత తో తీర్చిదిద్దాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. గ్రామ స్థాయిలోని అక్షరాస్యత వలంటీర్లు సాయంత్రం రెండు గంటల సమయం కేటాయించి నిరక్షరాస్యులకు చదువు చెప్పాలన్నారు. ప్రజలు వేలిముద్రలు వేయకుండా చదువు నేర్చుకుని చైతన్యవంతులుగా ఉండాలని ఆకాంక్షించారు. మండలాన్ని వంద శాతం అక్షరాస్యతగా తీర్చిదిద్దేందుకు సహకరించాలని కోరారు. కాగా మండలంలోని 26 గ్రామాలకు ప్రతి గ్రామానికి ఒక ప్రభుత్వ ఉపాధ్యాయుడితో పాటు ఒక వీవోఏ నిరక్షరాస్యులకు శిక్షణ ఇస్తారని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్ సత్యనారాయణ, సీసీలు బి. సుధాకర్, ఎస్.సుజాత, సీఆర్పీ సంతోష్, ఎమ్మెస్ అధ్యక్షురాలు జి. భద్రమ్మ, ఉపాధ్యాయులు, వీవో ఏలు పాల్గొన్నారు.

# వే సైడ్ మార్కెట్ ఏర్పాటుతో చిరు వ్యాపారులకు ఎంతో లబ్ధి

## -కోటి 90 లక్షల వ్యయంతో నిర్మించిన వే సైడ్ మార్కెట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే మేఘారెడ్డి

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

ఖిల్లా గణపురం మండల కేంద్రంలో ఒక కోటి 90 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన వే సైడ్ మార్కెట్ వల్ల చిరు వ్యాపారులందరికీ ఎంతో లబ్ధి చేకూరనుందని ఎమ్మెల్యే మేఘారెడ్డి అన్నారు. మంగళవారం వనపర్తి మార్కెట్ చైర్మన్ శ్రీనివాస గౌడ్ తో పాటు స్థానిక నాయకులతో కలిసి వే సైడ్ మార్కెట్ ను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గడప సముద్రం నిర్వాసితులకు వారి డిమాండ్ మేరకు నష్టపరిహారం చెల్లిస్తామని హామీ ఇచ్చారు. రానున్న మూడు సంవత్సరాల్లో నియోజకవర్గంలోని నిరుపేదలందరికీ పక్కా ఇల్లు నిర్మించి ఇవ్వడమే లక్ష్యమని అన్నారు. స్వయాన గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వనపర్తి నియోజకవర్గం దత్తత తీసుకున్నారని అందుకు తగ్గట్టుగా ఇండ్లు మంజూరు అవుతాయని



ఆయన తెలిపారు. వే సైడ్ మార్కెట్ లో వ్యాపారస్తులకు డిప్పు పద్ధతి ద్వారా వారి వారి స్థలాలను కేటాయిస్తారని అప్పటివరకు అధికారులకు సహకరించాలని ఎమ్మెల్యే కోరారు. అనంతరం మండల పరిధిలోని వివిధ గ్రామాల లబ్ధిదారులకు 30 మందికి కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ 23 మందికి సిఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. రైతులకు యూరియా కొరత ఎక్కడా లేదని మనకు ఇవ్వాల్సిన యూరియాను కేంద్రం ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తుందని తెలిపారు. వనపర్తి నియోజకవర్గం లో తవ్విన కాల్వలకు బొక్కలు పెట్టి అభివృద్ధి చేశామని బిల్లులు దండుకున్న నాయకులు



ఎవరో మీకందరికీ తెలుసని అన్నారు. భూ నిర్వాసితులకు రైతుల డిమాండ్ ప్రకారం 12 లక్షల 60 వేల రూపాయలను ఎకరా చొప్పున చెల్లిస్తున్నట్లు ఆయన తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు కాంగ్రెస్ తరపున బరిలో నిలిచే అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ రామకృష్ణారెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు మురళీధర్ రెడ్డి మండల కాంగ్రెస్ అధ్యక్షులు విజయ్ కుమార్ నాయకులు సాయి చరణ్ రెడ్డి క్యామ వెంకటయ్య వెంకటరావు రవి నాయక్ ఆగారం ప్రకాష్ నవీన్ రెడ్డి గంజాయి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఫోటోగ్రాఫర్లు నూతన టెక్నాలజీని వినియోగించుకోవాలి

## తెలంగాణ ఫోటోగ్రాఫర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎస్కే హుస్సేన్

తొర్రూరు ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు ఆగస్టు 26

ఫోటోగ్రాఫర్లు నూతన ఫోటోగ్రఫీ టెక్నాలజీని వినియోగించుకోవాలి అని తెలంగాణ ఫోటోగ్రాఫర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎస్కే హుస్సేన్ అన్నారు. మంగళవారం తొర్రూర్ డివిజన్ ఫోటో, వీడియో గ్రాఫర్ల సంఘం ఆధ్వర్యంలో నాంచారి మదూరు రెడ్డి గార్డెన్ లో ఫోటోగ్రాఫర్ల వర్క్ షాప్ ఘనంగా నిర్వహించారు. ఈ వర్క్ షాప్ కు సంఘ రాష్ట్ర అధ్యక్షులు ఎస్.కె హుస్సేన్ ముఖ్యఅతిథిగా హాజరై వర్క్ షాప్ ను ప్రారంభించారు. తొలుత ఫోటోగ్రఫీ పితామహుడు లూయిస్ డాగురే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం నూతన ఫోటోగ్రఫీ, వీడియోగ్రఫీ పరికరాలు, ఎడిటింగ్ సాఫ్ట్వేర్, లైవ్ స్ట్రీమింగ్ టెక్నాలజీ, డ్రోన్ కెమెరాల వినియోగం, 4కే వీడియో రికార్డింగ్, సినిమాటిక్ ఎఫెక్ట్ లపై వర్క్ షాపులో అవగాహన కల్పించారు. వివిధ పరికరాల టెక్నాలజీ పై నిపుణులు అవగాహన కల్పించారు. ప్రజల జీవనశైలికి అద్దం పట్టే పలు ఫోటోలు ఫోటోగ్రాఫర్లు ప్రదర్శించారు. సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు లింగమూర్తి, జిల్లా అధ్యక్షుడు తోట సుభాష్ లతో కలిసి రాష్ట్ర అధ్యక్షుడు హుస్సేన్ మాట్లాడారు. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారదులుగా ఫోటోగ్రాఫర్లు నిలుస్తున్నారని తెలిపారు. ఎంతో ఓపికతో , నిబద్ధతతో ఫోటోగ్రాఫర్లు తీసిన చిత్రాలు మనిషి మెదళ్లను కదిలిస్తాయని, అంతటి మహత్తరశక్తి చిత్రానికి ఉందన్నారు. ఫోటోల ద్వారా ఎన్నో క్లిష్టమైన సమస్యలను పరిష్కరించవచ్చని తెలిపారు. ఫోటోగ్రఫీకి ఏఐ టెక్నాలజీ తోడైందని, ఈ సాంకేతిక నైపుణ్యంతో ఫోటోగ్రఫీలో నూతన మార్పులు వచ్చాయన్నారు. కృత్రిమ మేధ (ఏఐ) ఫోటో, వీడియోగ్రఫీ రంగంలోకి రావడం విప్లవాత్మకమన్నారు. సెల్ ఫోన్ లో ఎన్ని ఫోటోలు తీసినా ప్రొఫెషనల్ ఫోటోగ్రాఫర్ తమ కెమెరాలో బంధించిన చిత్రానికి సాటి రాదని గుర్తు చేశారు. ఫోటోగ్రఫీలో వస్తున్న ఆధునిక సాంకేతికతపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక సర్టిఫికెట్ కోర్సు ప్రవేశ పెట్టేందుకు ప్రభుత్వం యోచిస్తుందన్నారు. అనంతరం జిల్లాలోని పలు ప్రాంతాల ఫోటోగ్రాఫర్లను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రెడ్ ఇన్ ల్యాబ్ దుంపటి తిరుపతి రాము , ఉమ్మడి వరంగల్ జిల్లా కోశాధికారి సత్యనారాయణ కార్యదర్శి కేస సందీప్, కోశాధికారి పడగల రవి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఫక్రుద్దీన్, తొర్రూర్ మండల అధ్యక్షులు మెరుగు కర్ణాకర్, ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు నాగేంద్ర చారి, గౌరవ అధ్యక్షులు వెంకన్న, కాసర్ల రవి, సాయికిరణ్ , వివిధ మండలాల ప్రతినిధులు పాల్గొన్నారు

# పాడి పరిశ్రమ అభివృద్ధికి సహకారం అందిస్తాం

## డెయిరీ సూపరిటెండెంట్ దేవేందర్

తొర్రూరు ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు ఆగస్టు 26

పాడి పరిశ్రమ అభివృద్ధికి సహకారం అందిస్తామని తెలంగాణ డెయిరీ సూపరిటెండెంట్ దేవేందర్ అన్నారు. మంగళవారం తొర్రూరు విజయ పాలశీతలీకరణ కేంద్రంను తెలంగాణ డెయిరీ రాష్ట్ర అధికారులు సందర్శించారు. పాల సేకరణ, విక్రయాలు, పాడి రైతుల అభివృద్ధి తదితర అంశాలపై తొర్రూరు డెయిరీ చైర్మన్ రాసాల సమ్మయ్యను అడిగి తెలుసుకున్నారు. పాలశీతలీకరణ కేంద్రంలో భూములు అన్యాక్రాంతం కాకుండా ప్రహరీ ఏర్పాటు చేసేందుకు నిధులు మంజూరు చేస్తామని అధికారులు తెలిపారు. తొర్రూరులో విజయ డెయిరీ పార్లర్ మంజూరు చేస్తున్నట్లు తెలంగాణ డెయిరీ సూపరిటెండెంట్ దేవేందర్ తెలిపారు. తొర్రూరు పాలకేంద్రం చైర్మన్ రాసాల సమ్మయ్య అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో విశ్రాంత అదనపు కలెక్టర్ సుబ్బారావు, వరంగల్ డిప్యూటీ డైరెక్టర్ కే శ్రావణ్ కుమార్ లతో కలిసి సూపరిటెండెంట్ దేవేందర్ మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం వ్యవసాయ రంగానికి అనుబంధంగా పాడి పరిశ్రమలు అభివృద్ధి చేసేందుకు కృషి జరుగుతుందన్నారు. పాల ఉత్పత్తి పెంచేందుకు సంఘాలు కృషి చేయాలని కోరారు. గేదె పాల సేకరణ ధరను రూ. 3 పెంచుతున్నామని, ప్రతినెల మొదటి వారంలో బిల్లులు చెల్లించేలా కృషి చేస్తామని తెలిపారు. విజయ డెయిరీ డిడి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ.... ఉమ్మడి వరంగల్ జిల్లాలో నూతన పాలశీతలీకరణ కేంద్రాల ఏర్పాటు, మౌలిక సదుపాయాల కల్పన, పాడి పశు వులకు నాణ్యమైన దాణా ఉత్పత్తికి ప్రతిష్టమైన కార్యచరణ చేపడుతున్నామన్నారు. విజయ డెయిరీ ఆధ్వర్యంలో మరిన్ని పార్లర్లు ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామన్నారు. విజయ డైరీ పై ప్రజలకు నమ్మకం ఉందని, దాన్ని నిలబెట్టుకునేలా పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎన్ టి యూసీ రాష్ట్ర అధ్యక్షులు పోరిక అశోక్ కుమార్, పాలకేంద్రం ఉపాధ్యక్షులు సుధాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి, తొర్రూరు, మహబూబాబాద్ పాలకేంద్రం మేనేజరులు సురేష్, బారి వెంకటనారాయణ, ప్రతినిధులు చంద్రమౌళి, సతీష్ లు పాల్గొన్నారు.

# క్షయ వ్యాధిగ్రస్తులకు పోషక ఆహార కిట్లు అందించిన దాతలు

## వైద్యధికారి డా. రవి రాథోడ్

ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు ఆగస్టు 27

మహబూబాబాద్ మంగళవారం జిల్లా కేంద్రంలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విశ్రాంత ఉద్యోగుల సంఘ వారి సహకారం తో ప్రధానమంత్రి టీబి ముక్త్ భరత్ అభియాన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. రవి రాథోడ్ పాల్గొని విశ్రాంత ఉద్యోగులతో కలిసి క్షయ వ్యాధిగ్రస్థులకు పోషకాహార కిట్స్ పంపిణీ చేశారు.

ఈ సందర్బంగా జిల్లా వైద్యధికారి. మాట్లాడుతూ దాతలు ముందుకు వచ్చి క్షయ వ్యాధిగ్రస్తులకు పోషక ఆహార కిట్లు అందించి క్షయ వ్యాధి రహిత జిల్లాగా తీర్చిదిద్దడానికి అందరూ సహకరించాలని కోరారు. క్రమం తప్పని మందులతో పాటుగా పోషకాహారం తీసుకుంటే టీబి వ్యాధిని జయించవచ్చునని తెలిపారు.



ఈ కార్యక్రమంలో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ మౌనిక, క్షయ వ్యాధి ప్రోగ్రాం అధికారి డాక్టర్ విజయకుమార్, ఎక్స్టెన్షన్ ఆఫీసర్ తోట శ్రీనివాస్,టి జి జి ఆర్ ఏ అధ్యక్షులు మైస నాగయ్య కార్యదర్శి వి సోమయ్య సభ్యులు వెంకటయ్య, జనార్ధన్, ఐ వి రమణయ్య, నారాయణ, టి అరుణ కుమారి, ఆర్ వెంకట్ రెడ్డి, రత్నమాచారి, ప్రవీణ్ కుమార్, యాదగిరి మరియు జనార్ధన్ క్షయ వ్యాధి సిబ్బంది మరియు పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మట్టి గణపతినే పూజిద్దాం!

## మాజీ సైనికుడు సంతోష్ రెడ్డి

నేటి ఫోకస్ న్యూస్, నాచారం:

నాచారంలోని శ్రీ మహాకాళి సహిత మహాకాళేశ్వర స్వామి దేవస్థానం వద్ద ఎస్ ఎస్ ఎస్ యువసేన,కాంగ్రెస్ రాష్ట్ర యువ నాయకులు,మాజీ సైనికుడు సంతోష్ రెడ్డి ఆధ్వర్యంలో మట్టి గణపతుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మట్టి గణపతులను పంపిణీ చేశారు.మట్టి గణపతిలను పూజించి పర్యావరణాన్ని కాపాడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరు మీద ఉందని వారు తెలిపారు. పర్యావరణాన్ని కాపాడాలంటే ప్రతి ఒక్కరు మట్టి గణపతిని పూజించాలని వారు కోరారు. వినాయక చవితి వేడుకల సందర్భంగా



ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ప్రజలు జాగ్రత్తగా వేడుకలు జరుపుకోవాలని సంతోష్ రెడ్డి సూచించారు. యువసేన సభ్యులు రమాకాంత్ లోకే, కిషోర్ రెడ్డి, విజయ్ కుమార్ సింగ్, జావీద్, సాయి ప్రసాద్, మహేష్ రెడ్డి, ఆలేటి శ్రీకాంత్, అక్షాంత్, సందీప్ జోని, రాహుల్, సందీప్ కుమార్, నరసింహ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# పండుగలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలి

## - అచ్చంపేట డిఎస్పి శ్రీనివాస్

అచ్చంపేట, నేటి ఫోకస్ న్యూస్

నేటి నుండి వినాయక చవితి, మీలాద్ ఉన్ నబీ పండుగలను హిందూ, ముస్లింలు శాంతియుతంగా జరుపుకోవాలని అచ్చంపేట డిఎస్పి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం పట్టణంలోని పోలీస్ స్టేషన్లో డి.ఎస్.పి. పీస్ కమిటీ మీటింగ్ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి హిందూ, ముస్లిం కుల పెద్దలు హాజరయ్యారు. ఈ సందర్భంగా డిఎస్పి శ్రీనివాసులు మాట్లాడుతూ..... వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు శాంతియుతంగా జరుపుకోవాలని, డిజె సాంగ్స్ సిస్టం ఎక్కువగా వాడకూడదన్నారు. పట్టణంలో గణేష్ మండపాలు ఎక్కడెక్కడ పెట్టుకుంటున్నారు వాటికి పర్మిషన్ ప్రతి ఒక్కరు తీసుకోవాలన్నారు. పండగల సందర్భంగా ప్రజలకు ఆటంకం కలిగించే పనులు చేస్తే క్రిమినల్ కేసులు పెట్టడం జరుగుతుందని ఈ సందర్భంగా ఆయా కుల పెద్దలకు సూచించారు. ముస్లిం జరుపుకునే పండుగను శాంతియుతంగా జరుపుకోవాలని తెలిపారు. ఎక్కడ ఘర్షణలు జరిగిన చట్టం ప్రకారం బాధ్యులపై కఠినమైన చర్యలు తప్పవని సందర్భంగా హెచ్చరించారు. హిందూ, ముస్లిం భాయ్ భాయ్ అంటూ పండుగ వాతావరణం ఉండే విధంగా ముందుకు వెళ్లాలని పలువురికి సంబోధించారు. ఈ కార్యక్రమంలో సిఐ నాగరాజు ఎస్సై, హిందూ, ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.